తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
26 జూలై 2025
పేజీలు : 08




# ఆన్‌లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**లాంగ్ పెండింగ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ ను త్వరగా పూర్తి చేయాలి**
**శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి.. సీసీ కెమెరాలు ఏర్పాటుపై దృష్టి పెట్టండి**
**మునిపల్లి పోలీసు స్టేషన్ ఎస్పీ ఆకస్మిక తనిఖీ**



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 25( జనం సాక్షి) :** మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాల గురించి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ పోలీసులకు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల మెయింటెనెన్స్ పరిశీలించారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డ్ ను తనిఖీ చేస్తూ లాంగ్ పెండింగ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అందింపుచ్చుకోవాలని సూచించారు. ఆయా వర్టికల్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని అన్నారు. సిబ్బంది అధికారులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, 24/7 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. నేరాల నివారణకు, జరిగిన నేరాలను చేధించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రమాద అంచున ఉన్న చెరువులు, కుంటల వద్దకు ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని యస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. ఈ సందర్భనలో స్టేషన్ ఇంచార్జి బక్కన్న ఎ.ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.


## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారినిగా వి. నీలిమ



**సంగారెడ్డి, జులై 25(జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారినిగా వి. నీలిమ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలసి, పూల మొక్క అందజేశారు.

# ఈ పరిశ్రమ పేరేంటీ..?

**ప్రమాదాలు జరిగిప్పుడు బంద్.. మళ్లీ కొత్త పేరుతో రిఓపెన్**
**గతంలో జరిగిన ప్రమాద బాధితులకు ఇప్పటికి మాననని గాయాలు**


పరిశ్రమ లోపల ఒక గోడపై అనుఫార్మా ప్రైవేటు లిమిటెడ్ అని కనిపించీ కనిపించనట్టుగా..


**రాజాపూర్, జులై25(జనంసాక్షి) :** ఒక పరిశ్రమ ప్రారంభించాలంటే పంచాయతీ అనుమతి, పరిశ్రమల శాఖ అనుమతి, మిషనరికి ఫ్యాక్టరీ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ అనుమతులు తప్పనిసరి. ఈ విధంగా పరిశ్రమ ఉత్పత్తిని బట్టి అనుమతులు ఉంటాయి. ఆ పరిశ్రమ పేరు పైనే ప్రభుత్వ టాక్సీ లు, ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. కానీ, రంగారెడ్డి గూడ శివారులో ఉన్న ఈ పరిశ్రమకు పేరు లేదు. ఇది ఒక కెమికల్ తయారీ పరిశ్రమ.

గతంలో దీని పేరు అనుఫార్మా ప్రైవేటు లిమిటెడ్‌గా కెమికల్ తయారీ జరిగేదని, గతంలో యాసిడ్ ట్యాంక్ పగిలి రంగారెడ్డి గూడ మొత్తం పొగతో నిండిపోయి, కళ్ళమంటలు , భరించలేని ఘాటైన వాసన వచ్చిందని, తర్వాత ఒక రసాయన మిశ్రమం మరుగుతున్న గాజు కుండ పగిలి నలుగురు కార్మికులు గాయాలపాలైనాలని, అదే సమయంలో కొన్ని రోజులు పరిశ్రమ బంద్ చేసి , తిరిగి రెండు మూడు సంవత్సరాలు నడిపించారని గ్రామస్తులు తెలిపారు. టీఎస్ ఐపాస్ అనుమతులతో దాదాపు ఏడు సంవత్సరాలు గా వివంతా ల్యాబొరటరీ పేరు మీద కొత్తగా పరిశ్రమ ప్రారంభించారని, కానీ అవే కాలం చెల్లిన రియాక్టర్లు, కెమికల్ పైప్ లైన్ లు ఉన్నాయని అవి మళ్లీ ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలకు గురవుతాయో అని రంగారెడ్డి గూడ, చుట్టు పక్కల గిరిజన తాండాల ప్రజలు వాపోతున్నారు. ఈ పరిశ్రమ జాతీయ రహదారిపై ఉండటం వల్ల రాత్రి వేళ పొగతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిశ్రమ లో బారీ రియాక్టర్లు ఉండటం అందులో ఎటువంటి రసాయనాలు మరగిస్తారో తెలియదు. దీనికి అతి దగ్గర లో పెట్రోల్ బంక్ ఉన్నది. ఈ మద్య కాలంలో రియాక్టర్ పేలుడు జరిగిన సంఘటనలు చూసిన తరువాత ప్రజలు ఈ పరిశ్రమలో ఎంత వరకు సేఫ్టీ పరికరాలు ఉన్నాయని, ఫైర్ ఎక్యూప్ మెంట్ ఉందా..! అనే సందేహాలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే పరిశ్రమకు పేరు లేదు. ఎప్పుడు బంద్ ఉందని ఎవరిని లోపలికి రానివ్వరు. కాబట్టి పత్రికల ద్వారా అడిగిన ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు పరిశ్రమను పరిశీలించి, ప్రజాభిప్రాయాన్ని సేకరించి అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు.


పరిశ్రమ పేరు బోర్డుకూడ లేదు..

పరిశ్రమలో ఉత్పత్తి జరుగుతున్నందునే పరిశ్రమ పరిసరాల్లో కెమికల్ వాసన, ప్రహరి గోడ పక్కన ఎర్రగా మారిన మట్టి లో గడ్డి కూడా మొలవలేదు. ఇలా బంద్ ఉందని గుట్టుచప్పుడు కాకుండా నడిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి పరిశ్రమలను పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ప్రజల పిర్యాదు లు వస్తేనే స్పందిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శలు చేస్తున్నారు.

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మహబూబ్‌నగర్ జంగయ్యను వివరణ కోరగా 2016 సంవత్సరం వరకు అనుఫార్మా ప్రైవేటు లిమిటెడ్ గా ఉన్నదని, తరువాత పరిశ్రమ బంద్ ఉన్నదని, 2022 లో వెంకట్ రెడ్డి తీసుకొని ఈ మద్య కాలంలో మొదలుపెట్టామని తెలిపాడని తెలిపారు.



పరిశ్రమ గోడ పక్కన కెమికల్‌తో ఎర్రగా మారిన మట్టి

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**పట్టణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**
**ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి**
**జడ్చర్లలో డ్రైడే కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**జడ్చర్ల, జులై 25 (జనంసాక్షి):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య, మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని, వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా జడ్చర్ల పట్టణంలో 3వ వార్డు గౌరీ శంకర్ కాలనీ, 14వ వార్డు నాగర్ కర్నూల్ రోడ్డు, 6వ వార్డులలో పరిసరాలను కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న డ్రై డే కార్యక్రమాలను కలెక్టర్ స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రైడే సందర్భంగా 3వ వార్డు గౌరీ శంకర్ కాలనీలో పర్యటించి మున్సిపల్ అర్.పి.లు, ఆశా, వార్డు అధికారులు పట్టణంలో ప్రజలకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు తెలుసు కున్నారు. పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, కూలర్ లలో నీరు నిలవ వుండకుండా తొలగించాలన్నారు. ప్రజలు ముఖ్యంగా తమ ఇంటి పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలవ వుంటే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, శుక్రవారం డ్రైడే పాటించాలని అన్నారు. నాగర్ కర్నూల్ రోడ్డు 14 వ వార్డ్ లో షాపుల ముందు వర్షా కాలంలో వరద నీరు రోడ్డు పైకి వస్తున్నట్లు కాలనీ వాసులు తెలుపగా వరద నీరు నిలిచి రోడ్డు పైకి రాకుండా డ్రెయినేజీ ద్వారా వెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. 6వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్న లబ్దిదారులతో మాట్లాడారు. 6వ వార్డులో డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పాత బస్ స్టాండ్ లో వ్యర్థాలు, చెత్త తొలగించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

**ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్**

జడ్చర్ల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని (ఏరియా ఆసుపత్రి) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ముందుగా ఆస్పత్రి పక్కన నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్ ను పరిశీలించి నిర్మాణ ప్రగతిని తెలుసుకున్నారు. ఆసుపత్రికి వెళ్లి ఓపి, ఇన్ పేషంట్‌ల నమోదు తెలుసుకున్నారు. జ్వర కేసుల గురించి ఆరా తీశారు. వారికి ఏ విధంగా చికిత్స అందిస్తున్నారని డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. పాత ఆసుపత్రి నుండి మార్చురీని కొత్త ఆసుపత్రికి షిఫ్ట్ చేయాలని సూచించారు.

**ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్**

అగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 గోదాం ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాంలో ఎరువుల నిల్వ స్టాక్ ను తనిఖీ చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ప్రస్తుత అవసరాలకు మేర రైతులు యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 లో 275 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజు స్టాక్ వస్తూ ఉంటుందని తెలిపారు. అక్కడికి వచ్చిన రైతుతో కలెక్టర్ మాట్లాడి ఎన్ని ఎకరాలలో పంట సాగు చేస్తున్నారని అడిగారు. రెండు ఎకరాల పొలం ఉందని, రెండు బస్తాలు ఎరువులు తీసుకున్నట్లు తెలిపారు. రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారు. భూమి వివరములు తనిఖీ చేశారు.

# టీయూడబ్ల్యూజే వనపర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా ఘనపురం విజయ్



**ఖిల్లా ఘనపురం 25, జులై ( జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన విలేకరి దేవరకొండ విజయ్ ను వనపర్తి లో ఇటీవలే జరిగిన తెలంగాణ రాష్ట్ర యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ తృతీయ మహాసభ లో నియోజక వర్గా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా ఉపాధ్యక్షుడిగా ఖిల్లా ఘనపరం కు చెందిన దేవరకొండ విజయ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది , శుక్రవారం విజయ్ తనా నివాసం లో మాట్లాడుతూ నాపై నమ్మకము ఉంచి వనపర్తి నియోజక వర్గా ఉపాధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్,జిల్లా అధ్యక్షులు మాధవరవు లకు ధన్యవాదాలు తెలుపుతున్నామని జిల్లా కమిటీ,నియోజక వర్గా కమిటీ కి నిత్యం అందు బాటులో ఉంటూ వారి ఆదేశాల అనుసరం పనిచేస్తానని తెలిపారు.

# కురుస్తున్నవర్షానికి కూలిన ఇల్లు



**మహమ్మదాబాద్ జూలై 25 (జనంసాక్షి) :** ఇటీవల అకాల వర్షాలు కురుస్తున్నందు వలన, మండలపరిధిలో గాధిర్యాల్ గ్రామంలో పాతకాలం నాటి మట్టి ఇల్లు కూలిపోయింది,అధికారి ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆర్ఐ హైమద్ కు విషయం తెలపగా గ్రామానికి చేరుకొన కూలడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను కూలిన మట్టి ఇండ్లని ఆర్ఐ హైమద్ పంచాయతీ సెక్రెటరీ హాజీ, పరిశీలించారు. ఇంటి యజమానిని పంచాయతీ భవనంలో సురక్షితంగా ఉండటానికి ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో ఉన్న మట్టి ఇండ్లు, పూరిగుడిసెలు, రేకుల, బండలు, ఇండ్ల వర్షానికి కూలిపడే అవకాశాలు ఉన్నందువలన ముందు జాగ్రత్తతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షానికి కూలిపోయే ఇండ్ల కుటుంబాలను గుర్తించి, పాఠశాలలోకి ఉండడానికి ప్రత్యేక ఏర్పాటుచేసి సురక్షితంగా ఉంచుతామన్నారు.పాతకాలం నాటి మట్టిఇండల్లో ఉండడం సురక్షితం కాదన్నారు డ్రైనేజ్ మరియు మోరీలు ఇంకుడు గుంతలు లాంటివి చిన్నపిల్లల్ని వెళ్ళనివ్వకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎక్కడైనా విద్యుత్ వైర్ తెగిపడిన స్తంభాలు విరిగిన వాటి దగ్గర పోకుండా విద్యుత్ శాఖవారికి లేదా ఉన్నత అధికారులకు తెలియజేయలన్నారు.

# హోటళ్లల్లో పంచాయతీ కార్యదర్శి ఆకస్మిక తనిఖీలు



**కొమురవెల్లి (జనం సాక్షి) :**

కొమురవెల్లి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ , అడిషనల్ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్ బొమ్మ. విఐపి పార్కింగ్, మరియు చౌరస్తా వద్ద ఉన్న హెూటలలో ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ,ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి హరీ ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ.. వర్షకాలం కాబట్టి ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయించొద్దని తెలిపారు. హెూటల్లో అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు తయారుచేస్తే కఠిన చర్యలు తప్పవని అని అన్నారు.ప్రజలకు కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే హెూటళ్ల పై దుకణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద ఉన్న రాజస్థాన్ హెూటల్లో తనిఖీ చేయగా కుళ్ళిన ఆహార పదార్థాలు ఉండడంతో ఆ హెూటల్ ని సీజ్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణ ,మల్లేశం ,శ్రీను, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాల డివిజన్ సాధన కోసం ఉద్యమిస్తాం

### కొమురవెల్లి మండల జేఏసీ నాయకుడు బాల్ మోహన్

**కొమురవెల్లి (జనం సాక్షి)** చేర్యాల ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమిస్తామని జేఏసీ నాయకుడు కుడిక్యాల బాల మోహన్ అన్నారు. జేఏసీ తలపెట్టిన బంద్ శుక్రవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ పాలనలో చేర్యాల ప్రాంతం మూడు ముక్కలుగా విడిపోయి పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయిందని, ఈ ప్రాంతాన్ని డివిజన్ ఏర్పాటు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు ఎన్నికల సభలో చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తానని హామీ ఇచ్చారని వారు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జేఏసీ దశల వారిగా ఉద్యమం చేపడుతుందని పేర్కొన్నారు. జేఏసీ నాయకులు కోడిశెల రంజిత్, బూరుగు సత్తయ్య, పకనాటి పర్శారములు, మల్లం అంజయ్య, మాదాసు దశరథం, మాదాసు యాదగిరి, ఏర్పుల కనకరాజు, లింగంపల్లి సురేష్, జె. బాబు తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవ కార్యక్రమం

**కొమురవెల్లి (జనం సాక్షి) జూలై 25 :** కొమురవెల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్ఐ రాజు, తహసిల్దార్ దివ్య, ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమంలో ఈరోజు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, పచ్చదనము పరిశుభ్రత చాలా ముఖ్యమని తెలిపారు, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పుట్టినరోజులు పెళ్లిరోజులలో మొక్కలు నాటడం ఆనవాయితీగా పెట్టుకోవాలని తెలిపారు. భావితరాల వారికి స్వచ్ఛమైన గాలి సమతుల్యమైన వాతావరణాన్ని అందించాలంటే నిరంతరంగా మొక్కలు నాటడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ఐ శ్రీనివాస్, ఏపీవో బాల్ లింగం, సెక్రటరీ హరిప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెడు అలవాట్లతో జీవితాలను పాడు చేసుకోవద్దు

### వివేక్, ఎస్సై, రాజగోపాలపేట



**నంగునూరు, జులై 25 (జనంసాక్షి) :** చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస అయి జీవితాలను నాశనం చేసుకోవద్దని రాజగోపాల పేట ఎస్సై వివేక్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై వివేక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని అన్నారు. సోషల్ మీడియాకు దూరం ఉంటే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని విద్యార్థులు మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళల రక్షణ చట్టాలు, షీ టీమ్ విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందే విధానాన్ని వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సామాజిక రుగ్మతలు, వాటి దుష్ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, సత్తయ్య, గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, రాజయ్య, రాజు, సిద్దిపేట షీ టీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, రజని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ ఖజాన్ద శ్రీనివాసరావు ఆరాధన

**మల్దకల్ (జనంసాక్షి) :** అపరోక్ష జ్ఞానులు మల్దకల్ శ్రీశేష దాసుల శిష్యుడైన ఖజాంద శ్రీనివాసరావు ఆరాధన ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మల్దకల్ శ్రీశేష దాసుల సన్నిదానంలో శ్రీనివాసరావు ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేషదాసవంశీయులు ధీరేంద్ర దాస్,శ్రీనివాసరావు, వంశీయులు డాక్టర్ ఆనంద్ వారి కుటుంబ సభ్యులు, రాయచూరు వెంకోబా రావు,గద్వాల మల్దకల్ రాయచూర్ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల కార్యక్రమం



**తూప్రాన్ (జనంసాక్షి) :** గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జెడ్పిటిసి ఎంపిటిసి స్థానిక ఎన్నికల సందర్భంగా శుక్రవారం మండల కార్యశాల కార్యక్రమం తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్థానిక సంస్థ ఎన్నికల కన్వీనర్ తుంగ కనకయ్య ఏళ్ళు రాంరెడ్డి నత్తి మల్లేష్ ముదిరాజ్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా శ్రీనివాస్ రెడ్డి తూప్రాన్ మండల మాజీ అధ్యక్షులు సిద్దిరాములు యాదవ్ తూప్రాన్ మండల బీజేపీ జనరల్ సెక్రటరీ అంబటి మహేష్ యాదవ్ పిట్ల శేఖర్ చుక్క రాము శక్తి కేంద్రం ఇంచార్జ్ కుంట రాజు సందీప్ గడ్డి నర్సింలు మండల ఉపాధ్యక్షులు ఉప్పరి నర్సింలు సీత నరేష్ కార్యకర్తలు జోడు నవీన్ కుంట రవి కరుణాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27న గ్రామ పాలన అధికారుల పరీక్ష

**ఉదయం 10 నుంచి 1 గంటల వరకు..**
**మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు..**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** గ్రామ పాలన అధికారులరెండవ దఫా పరీక్ష ఈ నెల 27 న నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.గ్రామ పాలన అధికారుల రెండవ దఫా పరీక్షను ఈ నెల 27 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ పాలన అధికారుల రెండవ దఫా నిర్వహించే పరీక్ష రాసే అభ్యర్థులు పాస్‌పోర్ట్ ఫోటోను నిర్ణీత స్థలంలో అతికించాలని, లేకుంటే, హాల్ టికెట్ అంగీకరించబడదని, పరీక్ష ప్రవేశం కు నిరాకరించడం జరుగుతుందని తెలిపారు.హాల్ టికెట్‌ను పరీక్షా కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద , పరీక్షా హాలులో కూడా చూపించాలని, లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబడరని స్పష్టం చేశారు అంతేకాకుండా అభ్యర్థి నామినల్ రోల్స్‌లో అతికించడానికి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను సమర్పించాలని సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ లేదా ఇతర గాడ్జెట్‌లను తమ వెంట తీసుకురావద్దని, చేతి గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు.లాగ్ టేబుళ్లు. పర్సులు. నోట్స్, చార్టులు, పేపర్లు లేదా రికార్డింగ్ పరికరాలు పరీక్ష కేంద్రం లోపలకి తీసుకు రావడానికి అనుమతి లేదని. అభ్యర్థులు, ముఖ్యంగా మహిళలు హ్యాండ్‌బ్యాగులు / జోలాస్ / పౌచ్‌లు మొదలైన వాటిని తీసుకుని పరీక్షకు రాకూడదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి క్లాక్ రూమ్ వంటి సౌకర్యం పరీక్షా కేంద్రంలో అందుబాటులో లేదని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. జీపివో పరీక్ష కు సంబంధించిన 9154283913 హెల్ప్ నెంబర్ ను సంప్రదించ వచ్చని ఆయన తెలిపారు.

# నానో యూరియాకు సాధారణ యూరియా కంటే రెండింతల వినియోగ సామర్థ్యం

**ఇఫ్కో లిమిటెడ్ జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు**



**నంగునూరు, జులై 25, (జనం సాక్షి) :** నానో యూరియాకు రెండవ, మూడవ దఫాల్లో వేసే పై పాటు యూరియాను భర్తీ చేయగల సామర్థ్యం కలిగి ఉంటుందని ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ (ఇఫ్కో)లిమిటెడ్ జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు చెప్పారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని వెంకటాపూర్, పాలమాకుల, నర్మెట, నంగునూరు, అంక్షాపూర్, గట్లమల్యాల రైతు వేదికల్లో శుక్రవారం నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇఫ్కో జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నాటు వేసిన తర్వాత 20 నుండి 25 రోజుల మధ్య ఒకసారి, 45 నుండి 50 రోజుల మధ్య ఒకసారి పిచికారి చేసుకోవాలని చెప్పారు. ఒక 500మి.లీ.నానో యూరియా ఒక బస్తా యూరియాకు సమానమని తెలిపారు. నానో యూరియాలో నాలుగు శాతం నత్రజని ఉంటుందన్నారు. వినియోగ సామర్థ్యం 85 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరియా రెండింతల వినియోగ సామర్థ్యం కలిగి ఉందన్నారు. తక్కువ పరిమాణం, తక్కువ ఖర్చు కలిగి ఉత్పత్తితో పాటు ఆదాయాన్ని పెంచుతుందని చెప్పారు. నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని తెలిపారు. దీన్ని సులభంగా నిల్వ చేసుకోవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.గీత, వ్యవసాయ విస్తరణ అధికారులు చొప్పరి శిరీష, ప్రేమ్ సాగర్, సాయి వర్మ, చైతన్య, , ప్రవళిక, పవన్, రమ్య, బాబు రాజు, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**కృష్ణ, జులై 25 (జనంసాక్షి):** క్రిష్ణ మండలం కున్సీ కస్తూర్ రాజ్ మోక్ష ఆరాధన ట్రస్ట్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది.శుక్రవారం విజయ్ రాజ్ తిలక్ సూరీశ్వర్ జీ మహారాజ్ మొదటి పుణ్య తిథి సందర్బంగా ఆయుష్ శాఖ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శిభిరం ప్రారంభోత్సవంలో ట్రస్ట్ అధ్యక్షుడు శ్రేణిక్ కుమార్ దొక,బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, ట్రస్ట్ సభ్యులు గ్రామ పెద్దలు అఖిల పక్షం నాయకులు, పాల్గొన్నారు.

# సిర్గాపూర్ ఎస్సైగా జి.మహేశ



**సిర్గాపూర్ జులై 25(జనం సాక్షి ) :** సిర్గాపూర్ నూతన ఎస్సైగా జి. మహేశ్ నియమిస్తూ ఎస్పి పరితోష్ పంకజ్ ఉత్తరాలు జారీ చేశారు. ఇంతకుముందు సిర్గాపూర్ ఎస్సైగా పనిచేసిన వెంకటరెడ్డికి సిఐగా పదోన్నతి పొందారు. గత రెండు నెలల గా స్థానిక ట్రైన్ ఎస్సైగా పనిచేస్తున్న జి.మహేష్ ను రెగ్యులర్ పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలు కు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై భాజపా శ్రేణుల సమీక్ష



**న్యాల్ కల్, జులై 25, (జనం సాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా అతి త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం మండల భాజపా పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఎన్నికల్లో పోటీ చేయడం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగువార్ అధ్యక్షతన మండలంలోని హద్దునూర్ లో గ్రామాల వారిగా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్వారక రవి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై పలు సూచనలు ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటీసీ, ఎంపీపీ పీటం కైవసంతో పాటు అధికంగా ఎంపీటీసీలు విజయం సాధించేందుకు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జహీరాబాద్ నియోజకవర్గపు సమన్వయకర్త నౌబాద్ జగన్, మండల పార్టీ శ్రేణులు ఓంకార్ యాదవ్, రాహుల్, విష్ణు, మధుసూదన్ రెడ్డి, వీరన్న పాటిల్, నవీన్ కుమార్, శ్రీధర్, వీరారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, అరుణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



**నంగునూరు, జులై 25 (జనంసాక్షి) :** నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కోటా కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య,పంచాయతీ కార్యదర్శి సృజన తదితరులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. కార్యక్రమంలో రాంపూర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎనగందుల యాదగిరి, బొడిగె శ్రీనివాస్ గౌడ్, గోక రాంరెడ్డి ,బొల్లు శ్రీశైలం, మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ చక్రపాణి గారు, బీఆర్ఎస్ నాయకులు లాల్ బహదూర్ రెడ్డి, ఆకుబత్తిని రాము, గఫూర్, మల్లారెడ్డి, బొల్లు తిరుపతి, లింగారెడ్డి, దేవర ఎల్లయ్య, మోటం శ్రీనివాస్, తాళ్లపల్లి మహేశ్ గౌడ్, గోవిందారం రాజు, కరుణాకర్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేరళ ఇ/మీ హైస్కూల్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**హుస్నాబాద్, జూలై 25(జనంసాక్షి)** స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థునీ, విద్యార్థులు శుక్రవారం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లినట్లు చైర్మన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి గల విద్యార్థినీ,విద్యార్థులు అందరిని వ్యవసాయదారుడైన మోహన్ వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి వరి నాట్లు ఏ విధంగా వేస్తారు, వ్యవసాయం దిగుబడి రావడానికి ఏ విధంగా మెలకువలు తీసుకోవాలని రైతును అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు, రోజు పిల్లలు స్కూల్లో నాలుగు గోడల మధ్య చదువుకోవడమే కాకుండా వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి ప్రాక్టికల్ గా చూపించడం ద్వారా పిల్లలకు రైతు కష్టం ఏ విధంగా ఉంటుందనేది తెలియజేయడం జరిగిందని, ఈ సందర్భంగా విద్యార్థులు నాట్లు వేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్, సెక్రటరీ, కార్రెస్పాండెంట్ అల్లి శైలేందర్ ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్ట పగలే ద్విచక్ర వాహనం అపహరణ

**చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని దుండగుడు**



**న్యాల్‌కల్, జూలై 25 (జనంసాక్షి) :** ఓ గుర్తు తెలియని దుండగుడు పట్టపగలే చోరీకి పాల్పడ్డ ఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, గంగువార్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గంగువార్ గ్రామానికి చెందిన నడిమి దొడ్డి అశోక్ కు చెందిన స్ప్లెండర్ ప్లస్ ( టీఎస్ 15 ఎఫ్ హెచ్ 8026) ద్విచక్ర వాహనాన్ని తన వ్యవసాయ పొలం, మెటల్ కుంట రోడ్డు పక్కన నిలిపి ఉంచి బాధితుడు అశోక్ తన వ్యవసాయ పొలంకు వెళ్లాడు. అంతలోనే ఓ గుర్తు తెలియని దుండగుడు నిలిచి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని అపహరించి పరారయ్యాడు. రోడ్డు పక్కన నిలిచి ఉంచిన ద్విచక్ర వాహనం కనిపించక పోవడంతో బాధితుడు అశోక్ వెంటనే స్థానిక హద్దునూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. చోరీకి గురైన ద్విచక్ర వాహనాన్ని గుర్తించేందుకు స్థానిక పోలీసులు, స్థానిక యువకులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**కొండాపూర్ 25 (జనం సాక్షి) :** మండల పరిధిలోని గంగారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 70 మంది విద్యార్థులకు గ్రామంలోని యువకుడు ఫోటోగ్రాఫర్ రాజు వారి తల్లి జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్లేట్ల పంపిణీ చేసారు. సద్దాం హుస్సేన్ పెన్సిల్ ల ను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో పోటీ పడాలన్నారు. చదువులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పాఠశాల అవసరాలలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, గ్రామస్తులు నాగేందర్, సద్దాం హుస్సేన్, రామచందర్,నషీర్, ప్రవీణ్, ప్రణీత్, విద్యార్థులు ఉన్నారు.

## ప్రతి వాణిజ్య సముదాయం ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి

### మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి



**నాగర్‌కర్నూల్, జూలై 25(జనంసాక్షి):** పట్టణంలోని దుకాణ యజమానులు, కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ట్రేడ్ తప్పనిసరిగా తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘ కార్యాలయం సిబ్బంది పట్టణంలో లైసెన్స్ తీసుకోని వారిని గుర్తించి లైసెన్స్ తీసుకోవాలని తెలియజేస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రగతి హాస్పిటల్ లైసెన్స్ కు సంబంధించి రూ, 1,93,125 లు చెల్లించి వారి ట్రేడ్ ను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలోని దుకాణ యజమానులు ఈ విధంగా ముందుకు వచ్చి ట్రేడ్ లైసెన్స్ తీసుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ శివశంకర్, వార్డు ఆఫీసర్ సాయిరాం, సిబ్బంది సతీష్, సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ప్యూరిఫైడ్ వాటర్, హొటల్ ప్రారంభం



**శ్రీరంగాపూర్, జూలై 25 (జనంసాక్షి) :** శ్రీరంగపురం మండలం పరిధిలో కంబాలాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ప్యూరిఫైడ్ వాటర్ కూలింగ్‌ను హొటల్ యాజమాని ప్రొప్రైటర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున శ్రీరంగాపురం మండలం ఎస్సై రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నాన్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ



**కొండాపూర్ జులై 25 (జనం సాక్షి) :** మండల పరిధిలోని మన్నాన్‌పల్లి అప్పర్ ప్రైమరీ స్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకం అమలును ఎంపీడీవో తనిఖీ చేశారు.భోజనం మెనూ ప్రకారం పెట్టడం జరుగుతుందని అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం సరఫరా చేయబడుతుందని, ఆహారము నాణ్యతగా ఉందని తెలిపారు. పాఠశాలకు సంబంధించి వివరాలన్నీ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం

### సిపిఐ మండల కార్యదర్శి దార దాసు




**ఊర్కొండ, జులై 25 (జనంసాక్షి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ శ్రేణులు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ ఊర్కొండ మండల కార్యదర్శి దార దాసు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిపిఐ పార్టీ ఉద్యమాలను బలోపేతం చేసి పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని అని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీని పటిష్టం చేసేందుకు ప్రజా సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేస్తూ పార్టీ నిర్మాణానికి సంస్థాగతంగా పెంచాలని సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడి 12 సంవత్సరాల కాలంలో దళితులు గిరిజనులు మైనార్టీలు బీసీలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లలపై బిజెపి డ్రామాలను పక్కకు పెట్టి అమలుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మహాసభలు ఆగష్టు 1, 2వ తేదిలో సిపిఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఆగష్టు 1న హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న మార్కెట్ యార్డ్ లో మధ్యాహ్నం 3గంటలకు భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ లు హాజరవుతున్నారని తెలిపారు. ఆగష్టు 2వ తేదీన ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న శుభం ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి సిపిఐ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో ప్రకాష్, పురుషోత్తం, నరసింహ, ప్రభాకర్, నరేష్, రామ్ చందర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# కంకోల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

### కూరగాయల మార్కెట్, పశువుల సంత కోసం స్థల సేకరణ చేపట్టాలి : మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, జులై 25( జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ లో త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన ప్రతినిధులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంకల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం స్థల సేకరణ చేపట్టాలని రెవిన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే కూరగాయల మార్కెట్, పశువుల సంత ఏర్పాటు చేయను అంటే తెలిపారు. కంకోల్ గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ మునిపల్లి మండల అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ తాటిపల్లి రాంరెడ్డి, నాయకులు కంకోల్ నగేష్, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## బహుమతి అందజేత

**పాపన్నపేట: జులై 25 (జనంసాక్షి):** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించారు. మిషన్ పరివర్తనలో భాగంగా పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ బృందం సభ్యులు బహుమతిని సాధించారని ప్రిన్సిపల్ నర్సింలు తెలిపారు. కమ్యూనిటీ అధ్యాపకురాలు ఫిర్ దౌస్ శుక్రవారం బృందం సభ్యులకు కళాశాలలో బహుమతిని అందజేశారు. డ్రగ్స్ ను తరిమికోట్టాలని, విద్యార్థులు ఆధునిక సమాజంలో చైతన్య వంతంగా ఉండాలన్నారు.



## కేతకిలో డీసీఎంఎస్ చైర్మన్ పూజలు

**ఝరాసంగం, జూలై 25(జనం సాక్షి) :** దక్షణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆవరణలోని అమృతగుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి అభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ కు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, నాయకులు నరసింహ గౌడ్,బి. సంగమేశ్వర్, మాణిక్ ప్రభు పటేల్,శ్రీనివాస్ రెడ్డి, బానోతు కిషన్,సంతోష్ పటేల్, సత్యనారాయణ సింగ్, సంగమేశ్వర్, ఎజాజ్ బాబా,ప్రవీణ్ పాటిల్, అశోక్ పాటిల్, వీరన్న పాటిల్, శ్రీనివాస్ పాటిల్ పాల్గొన్నారు.

## ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి.. 10, 24 వ వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్సీ





**నాగర్ కర్నూల్, జూలై 25(జనంసాక్షి):** ఇటీవల కురుస్తున్న వర్షాలకు మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా కేంద్రంలోని 10 మరియు 24 వార్డులలో వర్షపునీరు ఇండ్లలోకి చేరుకొని తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి దృష్టికి మాజీ కౌన్సిలర్లు బాదం సునీత నరేందర్ తోపాటు 24వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్ తీసుకురావడంతో శుక్రవారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తో పాటు సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పరిస్థితి ఇలా నెలకొని ఉంటే ఎలా అని వెంటనే మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగునీరు కాలనీలలోకి ప్రవేశించకుండా ఎప్పటికప్పుడు అండర్ డ్రైనేజీ సిస్టం అధికారులు వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని మునిసిపల్ అధికారులకు సూచించారు. కాలనీలలో ప్రజలు ఇటీవల కురిసిన వర్షాలకు తాము ఎదుర్కొన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు వెంటనే కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం జరుగుతుందని వాటిని యుద్ధ ప్రాతిపదికన ఖర్చు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో పలు వార్డుల మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వేములవాడ తరలిన మున్నూరుకాపులు

### రాజకీయంగా చిన్నచూపు తగదు : పుట్టం పురుషోత్తమరావు



**శివ్వంపేట జూలై 25 జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం వేములవాడలో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో సుమారు 20 వాహనాలలో మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణం రామాయంపేట, నర్సాపూర్ కౌడిపల్లి, వెల్దుర్తి, శివంపేట కొల్చారం మండలాల నుంచి మున్నూరు కాపు కులస్తులు వేములవాడ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఎంకె సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ప్రమాణ స్వీకార మహోత్సవ సభ ముగిసిన తర్వాత వేములవాడలోని శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామిని, అలాగే బద్ది పోచమ్మ ఆలయాల్లో అమ్మవారిని, స్వామివార్ల ను దర్శించుకొని ఆలయాల్లో ఆయన కార్యవర్గంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంఘం యొక్క కమిటీలను వేసుకొని గ్రామీణ స్థాయి నుంచి సంఘాలను బలోపేతం చేస్తామన్నారు అందరం సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. వీలైనంత త్వరలోనే సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, జిల్లా కమిటీల నియామకం చేపడతామన్నారు. ప్రస్తుత రాజకీయ సమాజంలో మున్నూరు కాపుల పాత్ర చాలా తక్కువగా ఉన్నదని ప్రభుత్వాలు మనల్ని చిన్న చూపు చూడడం తగదని, రాబోయే రోజులలో మన సత్తా మన సమ్మేళనం ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చల్ల నరేందర్, దేమే యాదగిరి, వీర్ కుమార్, పద్మ రాజశేఖర్, ఏ మల్లేశం, జి మహేష్, ఏ కుశయ్య, ఏ రాజు, లతో పాటు కుల పెద్దలు, సంఘ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వగ్రామానికి సీసీ కెమెరాలు బహూకరణ

### బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోల నవీన్ కుమార్

**కౌడిపల్లి జూలై 25,(జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోల నవీన్ కుమార్ శుక్రవారం రైతు వేదిక వద్ద నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, స్థానిక ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఆధ్వర్యంలో కౌడిపల్లి పోలీస్ స్టేషన్ కి తహసిల్దార్ కార్యాలయానికి సీసీ కెమెరాలు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు నవీన్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 8 సిసి కెమెరాలతో కలిగిన రెండు సెట్లను అడ్వాన్స్ టెక్నాలజీ తో కూడుకున్నటువంటి నైట్ విజన్ కెమెరాలు గ్రామ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇవ్వడం జరిగిందని, విటి ఖరీదు 60 వేలు రూపాయలు ఉంటుందనీ ఈ సందర్భంగా నవీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్, నాయకులు చంద్రా గౌడ్, దుర్గా రెడ్డి, రాజీవ్ రెడ్డి, సందీప్ కుమార్, బిస పురుషోత్తం, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఆక్సిజన్ శాతాన్ని పెంచడానికి మొక్కలు నాటాలి

### మొక్కలు పంపిణీలో పంచాయతీ సెక్రటరీ నాగరాజు



**మానవపాడు,జూలై 25 (జనం సాక్షి) :** వాతావరణంలో ఆక్సిజన్ శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆయన ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఇంటికి 6 మొక్కలను పంపిణీ చేశామన్నారు. పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మానవపాడులో విరబూసిన బ్రహ్మ కమలం



**మానవపాడు, జూలై 25 (జనం సాక్షి ) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలో అరుదైన బ్రహ్మ కమలం విరబూసింది. స్థానిక అంగన్వాడీ టీచర్ సుమిత్ర ఇంటి ఆవరణలో ఒకటి, నాగ సులోచన ఇంట్లో మూడు బ్రహ్మ కమలం పువ్వులు గురువారం రాత్రి విరబూశాయి. హిమాలయాల్లో మాత్రమే వికసించే ఈ బ్రహ్మ కమలం తమ ఇంటి ఆవరణలో విరబూయడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. బ్రహ్మ కమలం పుష్పానికి హారతులు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేకంగా పూజించారు.

## బీరంగూడ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు



**అమీన్పూర్, జూలై 25 (జనం సాక్షి) :** నిత్యం ట్రాఫిక్ సమస్యలతో బీరంగూడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. ఉదయం సాయంత్రం రద్దీ సమయాల్లో ఈ సమస్య ఏర్పడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీరంగడు కమాన్ నుంచి కిష్టారెడ్డిపేట వరకు నిర్మించిన రోడ్డు కొంత దూరం డివైడర్ లేకపోవడంతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. సాయి కాలనీ వంతెన నుంచి భ్రమరాంబ కాలనీ వరకు రోడ్డు ఇరుకుగా మారింది. దాంతో ఉదయం ఉద్యోగులు విద్యార్థులు వెళ్లే సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాహనదారులు ఈ ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించి ప్రజలకు ట్రాఫిక్ ఇక్కడ లేకుండా చూడాలని కోరుతున్నారు.



## విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలి

### మునిపల్లి ఆదర్శ పాఠశాలలో షీటీమ్ అవగాహన

**సంగారెడ్డి, జులై 25 (జనంసాక్షి) :** విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని షీ టీం హెడ్ కానిస్టేబుల్ రవీందర్, మహిళ హెడ్ కానిస్టేబుల్ సంతోషి, వీరప్ప ఆదర్శ పాఠశాల విద్యార్థులకు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి ఆదర్శ పాఠశాలలో షీటీమ్ బృందం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వాడకం వల్ల లాభనష్టాలు, తల్లి దండ్రులు ఇన్సూరెన్స్, గుడచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా ప్రభావం, ఇంటర్నెట్ వల్ల ప్రయోజనాలు, నష్టాలు, పాఠశాలలో వారి నడవడిక, ఫోటోస్ షేరింగ్ వల్ల ప్రమాదాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ల జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి మళ్లించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ డా. కె. మల్లిక , ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**మిడ్జిల్ జూలై 25 (జనం సాక్షి)** మండలంలోని దోనూరు గ్రామానికి చెందిన బాసాని ఫాతిమా గత కొన్ని రోజులుగా తల నరాల సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ వ్యాధికి స్వతహగా చికిత్స చేయించుకునే స్తోమత ఆ కుటుంబానికి లేకపోవడంతో గమనించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుండి వైద్య చికిత్సల కొరకు కావలసిన 5,00,000 లక్షల రూపాయల ఎల్ఓసిని బాధిత కుటుంబానికి అందించారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



**కొండాపూర్, జూలై 25 (జనం సాక్షి) :** నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని.. ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కొండాపూర్ తాహసిల్దార్ అశోక్ అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.. రేషన్ కార్డులలో పేరు తొలగింపులు,నమోదు అలాగే కొత్త రేషన్ కార్డులు ప్రక్రియ క్షేత్రస్థాయిలో జరుగుతుందని,వచ్చిన ప్రతి అప్లికేషన్ డేట్ ఆధారంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు.తమకు సహకరిస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఏ నోట చూసిన గతంలో ఉన్న అధికారికి, ప్రస్తుతం ఉన్న అధికారికి మధ్య వ్యత్యాసాన్ని మాట్లాడుకుంటూ.. ప్రస్తుతం ఉన్న తాహసిల్దార్ అశోక్ జవాబుదారీగా ఉన్నారని మండల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల నడిగడ్డ,జులై 25 (జనంసాక్షి) :** మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి,రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక,సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ జరుగుతుందని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తోందని అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ప్రమాద భీమా,రుణ భీమా కల్పనతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి,పాఠశాల నిర్వహణ,క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ,స్కూల్ యూనిఫామ్‌ల తయారీ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పనులు మహిళలకే అప్పగిస్తూ,వారికి ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు.మహిళలు అందరూ తమలోని శక్తి,నైపుణ్యాలను, కళలను, సృజనాత్మకతను వెలికి తీసి అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.రేషన్ కార్డుల ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీతో పాటు, సంక్షేమ ఫలాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధరూర్ మండలం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, వ్యవసాయానికి నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయాలు, రోడ్లు, విద్యాభివృద్ధిపై కృషి జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ధరూర్ మండలంలో 632 మహిళా సంఘాల్లో 7000 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని,ఇంకా అనేక మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు,ఉపాధి అవకాశాలు,వడ్ల కొనుగోలు,యూనిఫామ్ స్టిచింగ్ వంటి పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడా ఈ మండలానికి 800 మంది అరులైన వారికి మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు త్వరగా పనులను ప్రారంభించి నిర్మాణం చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా ధరూర్ మండలానికి 600 పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పరిష్కారం కల్పించబడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో తీసుకున్న ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు పెట్రోల్ బంకులు,సోలార్ ప్లాంట్లు వంటి పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని,తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.4.70 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు,రూ. 49.41 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు,నాలుగురు మహిళా సభ్యురాలు మరణిస్తే వారి కుటుంబానికి బీమా చెక్కులను,లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు,మహిళా సంఘాల సభ్యులు, మహిళలు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎర్ర సత్యం అన్న సేవలు మరువలేం

### మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**జడ్చర్ల, జులై 25 (జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అన్న సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎర్ర సత్యం కాంపౌండ్ లో ఎర్ర సత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ ఎర్ర సత్యం అన్న ఆశయ సాధన కోసం పాటుపడదామని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి సత్యం అన్నఎల్లప్పుడూ కృషి చేసేవారని, ఆయన ఆదర్శాలను అందరూ పాటించాలని పలువురు వక్తలు అన్నారు. సత్యం అన్న సమాజానికి చేసిన సేవలను, ఆయన నిస్వార్థ సేవా గుణాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### పురపాలక సంఘ కమిషనర్ టి. మల్లికార్జున్



**హుస్నాబాద్, జులై 25(జనంసాక్షి)** సీజనల్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సూచించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా 18 వ వార్డులో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్, స్ప్రే, బ్లీచింగ్ చల్లడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇంటింటికి తిరుగుతూ ఇంటి యజమానులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, ఇంటి పరిసర ప్రాంతంలో పాత సామాగ్రి లో నీటి నిల్వ ను స్వయంగా తొలగించారు. కమిషనర్..మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఇంటిలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు, వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు, ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.అనంతరం వార్డ్ లో కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను పరిశీలించి వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు సాంబరాజు,భవాని,వెంకటేష్ శివకుమార్, శ్రీధర్, మెప్మా రిసోర్స్ పర్సన్ పద్మ,ఆశ వర్కర్, ఏఎన్ఎం అంగన్వాడి టీచర్,వాటర్ సప్లై ఇంచార్జి బూరుగు రవి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 3 కోట్ల వ్యయంతో సీ.సీ రోడ్డు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్



**గద్వాల నడిగడ్డ,జులై 25 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు శుక్రవారం 3 కోట్లు వ్యయంతో సీ.సీ రోడ్డు,డ్రైనేజీ,కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు దడవాయులకు, హమాలీలకు,చాట కూలీలకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు.త్వరగా సీ.సీ రోడ్డు, డ్రైనేజీ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులను పూర్తిచేసి ప్రజలకు, రైతులకు అందుబాటులో తీసుకొని రావాలి కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు,మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు,వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్,మాజీ కౌన్సిలర్స్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావేశం

**చేర్యాల (జనంసాక్షి) జులై 25 :** జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం ఆధ్వర్యంలో అర్జున్ పట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సింగపాక కుమార్, బైతి శ్రీను, ముస్త్యాల యాదగిరి, భీమ్ రెడ్డి నర్సింహ రెడ్డి, ఖలీల్, తాళ్లపల్లి నర్సింహులు, రామచంధర్, శ్రీశైలం పాల్గొన్నారు.



# వీరభద్రేశ్వర హుండీ ఆదాయం రూ.6 లక్షల 72 వేలు

### ఈవో శివ రుద్రప్ప

**రాయికోడు,జులై 25,(జనం సాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయ హుండీ ఆదాయం ఆరు లక్షల 78, వేల 340 వచ్చినట్లు ఈవో శివ రుద్రప్ప తెలిపారు శుక్రవారం దేవా దయ ధర్మాదాయ అధికారులు శ్రీధర్ రెడ్డి దేవాలయ కమిటీ ఛైర్మన్ సతీష్ కులకరణి ఎస్సై చైతన్య కిరణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ పలువురు ప్రజా ప్రతినిధు లు అర్చకుల ఆధ్వర్యంలో పది నెలలకు సంబంధించిన దేవాలయం లెక్కించారు.ఈ లెక్కింపులో 6, లక్షల 78, వేల పైచిలుకు ఆదాయం వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎన్ మానేయ ఈశ్వరయ్య స్వామి జి శివకుమార్ దేవాలయ వైస్ చైర్మన్ గువ్వ భీమన్న కమిటీ సభ్యులు ఉప్పరి విట్టల్ బసంతరావు నర్సింలు దత్తు రెడ్డి జూనియర్ అసిస్టెంట్లు శివానంద ఇందూరి కృష్ణ శ్రీకాంత్ రెడ్డి దత్తు పలువురు అర్చకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు నిర్మూలనకై అక్షర విద్యార్థుల ర్యాలీ

**పొగాకు రహిత పాఠశాలగా అక్షర పాఠశాల చాలెంజ్**
**అక్షర పాఠశాల కరస్పాండెంట్ పడాల రేణుక జగదీష్**

**జడ్చర్ల, జులై 25 (జనం సాక్షి):** పొగాకు వ్యతిరేకంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని అక్షర కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు పట్టణంలో నో టొబాకో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పొగాకును నిర్మూలించాలని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, పొగాకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ



ర్యాలీ నిర్వహించారు. అక్షర పాఠశాల నుండి సిగ్నల్ గడ్డ అంబేద్కర్, పూలే చౌరస్తా వరకు విద్యార్థులు




చేపట్టిన ర్యాలీని పాఠశాల కరస్పాండెంట్ పడాల రేణుక జగదీష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు నిర్మూలనకై ప్రజలకు అవగాహన కల్పించి, గుట్కా, తంబాకు, సిగరెట్, బీడీ వంటి వాటికి దూరంగా ఉంచడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పొగాకు రహిత పాఠశాలగా అక్షర కాన్సెప్ట్ పాఠశాల సవాలును (టొబాకో ఫ్రీ స్కూల్ ఛాలెంజ్) స్వీకరిస్తుందని తెలిపారు. పొగాకులో ఉండే నికోటిన్ మెదడుపై పని చేయడంతో యువత మత్తుకు బానిసలుగా మారుతున్నారని, ప్రాణాంతకమైన పొగాకు ప్రతి ఒకరు దూరంగా ఉండాలని, పొగాకు నో అని, ఆరోగ్యానికి అవును అని చెప్పాలని అన్నారు. పొగాకు వాడడం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి ఇతరులకు అవగాహన కల్పించి, పొగాకు దూరంగా ఉండడానికి ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం పొగాకు వ్యతిరేకంగా పాఠశాల విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొయినుద్దీన్, ఉపాధ్యాయు రాలు జ్యోతి, భాగ్యశ్రీ, అనిత, వాసవి పాల్గొన్నారు.




# కల్వకుర్తి పురపాలక సంఘంపై బిజెపి జెండా ఎగరాలి

## జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**కల్వకుర్తి జులై 25( జనం సాక్షి)**
బిజెపి తెలంగాణా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్లో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆచారి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కల్వకుర్తి పురపాలక సంఘం పై బిజెపి జెండా రెపరెపలాడాలని, దానికోసం కార్యకర్తలు నాయకులు నిరంతరంగా పనిచేయాలని గెలుపు దక్కేవరకు విశ్రమించోద్దని, నాకోసం పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత నాపై ఉందని, ఇకనుంచి ప్రతివారం సమీక్ష నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయడంకా మోగించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆచారి సమక్షంలో పట్టణంలోని విద్యానగర్ వాసి రిటైర్డ్ ఎంప్లాయ్ ఆర్ కాళిదాస చారి బిజెపి పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్చార్జిలు బండెల




రామచంద్రరెడ్డి,సూర్య కృష్ణ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నిరుకంటి రాఘవేంద్ర గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేడ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ గుండోజు గంగాధర్, సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, పెద్దారి విజయ్ కుడుముల రాంరెడ్డి, తగుళ్ల వెంకటేష్, నరేష్ గౌడ్,కిరణ్ కుమార్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు పానుగంటి శివకుమార్,యువజన మోర్చా అధ్యక్షులు సంపతి శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,అభిగౌడ్, జనరల్ సెక్రటరీలు నాపశివ, పెద్దారి పర్వతాలు, భూత్ అధ్యక్షులు, రాజు సాగర్, దేవర్ల అంజి, వాకిటి శ్రీకాంత్,శశి గౌడ్, కూన ప్రవీణ్,రాజశేఖర్,మరాఠీ శ్రీశైలం, వెంకటేష్ చారి,అఖిల్,వెంకటేష్, రమేష్ యాదవ్, నాయకులు పురం మహేశ్వర్ రెడ్డి,రమేష్ యాదవ్,బూర్గుల వెంకటేష్, అరవింద్ రెడ్డి,బూర్గుల ఆంజనేయులు, సుమంత్ గౌడ్, గోపి సాగర్, మాకం శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యూరాలజీ అధిపతిగా డాక్టర్ మాధవరావు



**శివ్వంపేట, జూలై 25 జనంసాక్షి :** శివంపేట మండలం చండి గ్రామానికి చెందిన వీరమల్ల మాధవరావు ఒక పేద కుటుంబంలో జన్మించి ఈరోజు న్యూరాలజీ విభాగానికి అధిపతిగా ఎంపికయ్యారు. పట్టుదల, కృషి ఉంటే మనిషి ఎంత ఎత్తుకైనా ఇదిగోవచ్చుని మండలం లోని ఒక కు గ్రామానికి చెందిన సాధారణ వ్యక్తి నిరూపించాడు. డాక్టర్ మాధవరావు వరంగల్ జిల్లాలోని కాకతీయ మెడికల్ కాలేజీకీ చెందిన ఆసుపత్రిలో మెడికల్ విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ, కొన్ని సంవత్సరాలుగా అదే కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా న్యూరాలజీ విభాగంలో పనిచేస్తున్నారు. ఆయన సేవలను మెచ్చిన ప్రభుత్వం ఇటీవల డాక్టర్ మాధవరావును కేఎంసీ కళాశాల న్యూరాలజీ డిపార్ట్మెంట్ కు అధిపతిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న ఈ న్యూరాలజీ విభాగ అధిపతి పోస్టుకు డాక్టర్ మాధవరావు చేరికతో ఇకపై సాధారణ రోగులకు సైతం న్యూరాలజీ సేవాలు ఊపందుకొను న్నాయి. డాక్టర్ మాధవరావు ఎంపికతో తెలంగాణలో అతిపెద్ద న్యూరాలజీ డిపార్ట్మెంట్గా కేఎంసి అవతరించను న్నది, ఇప్పటికే దేశవ్యాప్తంగా పేరుపొందిన కళాశాలలో చదివినవారు ఇక్కడ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ మాధవరావు ఇదే కళాశాలలో ఎంబిబిఎస్ ఎండి పట్టా పొంది, పలు ప్రాంతాలలో పనిచేసి, తిరిగి ఇదే కళాశాలకు ప్రొఫెసర్ గా ఎంపికవ్వడం ఎంతో అభినందనీయం. డాక్టర్ మాధవరావు మాట్లాడుతూ కాకతీయ మెడికల్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకువస్తానని, కేఎంసీ కళాశాలకు న్యూరాలజీ డిఎం తీసుకురావడమే తన ప్రధాన దేయ్యంగా పని చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే దవాఖానాలో న్యూరో ఇన్సెంటివ్ కేర్ యూనిట్ ఏర్పాటు చేసి నిరంతరం రోగులకు న్యూరాలజీ సేవలు అందేటట్లు కృషి చేస్తానన్నారు. మందులకు లొంగని మూర్చరోగులకు, న్యూరో సర్జన్ నిమ్స్ వారితో మాట్లాడి వైద్యం చేస్తామన్నారు. మతిమ రుపు, పక్షవాతం రోగులకు అలాగే పార్కిన్ సన్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ మాధవరావు వెల్లడించారు. తాను పేద ప్రజల వైద్యం కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. డాక్టర్ మాధవరావు కేఎంసీ కాలేజీకి అధిపతిగా ఎంపిక ఇవ్వడం పట్ల చండీ గ్రామస్తులతో పాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్

**కృష్ణ, జులై 25 (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్నదని కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు షేక్ సర్ఫరాజ్ అన్నా రు.శుక్రవారం మండలంలో నూతన ఇందిరమ్మ.ఇళ్లకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ద్వారా అమలులో ఉన్న కీలకమైన పథకం ఇందిరమ్మ ఇండ్లు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి ఆశయం ప్రతి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలనేదేనని అన్నారు. ఆశయం మేరకు కృష్ణ గ్రామ పరిధిలో నూతన ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు శివరాజ్, అబ్దుల్ ఆసిఫ్, శివరాజ్ దంపతులు, వాకిటి బాబు, కృష్ణ, ప్రఫుల్ ఆచార్ లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

## ఎంఈఓ మంజులా దేవి



**జడ్చర్ల, జులై 25 (జనంసాక్షి):** ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని జడ్చర్ల ఎంఈఓ మంజులా దేవి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయిలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఎంఈఓ మంజులాదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో రిసోర్స్ పర్సన్ లు చర్చించే అంశాలను తమ పాఠశాలలో అమలు పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు, అనంతప్ప, వెంకట్ రెడ్డి, లక్ష్మి, రిసోర్స్ పర్సన్ లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ధరలను నియంత్రణకు మీటింగ్



**జనంసాక్షి, నార్సింగి జులై 25 :** మండల కేంద్రంలోని రైతు వేదికలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీఓ ఆనంద్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ధరలను నియంత్రించడానికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ తాపీ మేస్త్రీ, నిర్మాణ సామగ్రి డీలర్లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన సామగ్రిని అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ధరల నియంత్రణకు మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ నియమించారని తెలిపారు. ఇండ్ల నిర్మాణ సామగ్రి డీలర్లు నిర్ణీత ధరలకే విక్రయించాలని, మేస్త్రీలు ఎక్కువ కూలి తీసుకోవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు మేస్త్రీలు ప్రభుత్వం తరపున అందే నిర్మాణ వ్యయం 5 లక్షల తోనే జరిగేలా చూడాలని, వృధా ఖర్చులు చేసి నిర్మాణ వ్యయం పెరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తాపీ మేస్త్రీలు, నిర్మాణ సామగ్రి డీలర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఈత మొక్కలతో సాధ్యం : ఎక్సైజ్ శాఖ

**పాపన్నపేట, జులై 25 (జనంసాక్షి) :** కల్తీ లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన కల్లును అందించాలంటే గీత కార్మికులు ఈత మొక్కలు నాటడంతో సాధ్యమవుతుందని ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు పేర్కొన్నారు. వనమహోత్సవంలో భాగంగా కొడపాకలో శుక్రవారం ఆ శాఖ సిబ్బంది, గీత కార్మికులతో కలిసి ఈత మొక్కలు నాటారు. ఈసందర్బంగా ఎక్సైజ్ ఎస్ఐ మాన్ సింగ్,కానిస్టేబుళు వెంకటేశం, నరేష్, వేణు, సురేష్, గీత కార్మికులు సంతోష్ గౌడ్,విఠల్ గౌడ్, సాయాగౌడ్, సంగయ్య తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



**చేర్యాల (జనంసాక్షి) జులై 25 :** విద్యుత్ గురై మృతి చెందిన సంఘటన మండలంలోన వీరన్న పేట గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు పొన్నపోయిన ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. తన పాడి గేదె రోజువారి మాదిరి లాగే శుక్రవారం తన వ్యవసాయ భావి వద్ద మేత మేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు వాపోయాడు.

## బిజెపి చేర్యాల మండల నూతన కమిటీ ఎన్నిక

**చేర్యాల (జనంసాక్షి జులై 25 :** చేర్యాల మండల బిజెపి అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశం కోసం, ధర్మం కోసం, పనిచేసే ఏకైక పార్టీ బిజెపి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో చేర్యాల మండలంలో కాషాయపు జెండా ఎగురవేసే ప్రణాళికలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శిగా చౌట బాలరాజు,ఉపాధ్యకులు అనుముల సిద్ధారెడ్డి,బయ్యారపు యాదగిరి,కేరోజు చంద్రశేఖర్, ఉత్కం భానుచందర్ గౌడ్, కార్యదర్శులుగా కాలి కృష్ణమూర్తి,చర్మ శ్రీనివాస్,గంధాల సత్యనారాయణ, పోలోజు రవి చారి,కోశాధికారిగా నిమ్మ మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి,%+%. రవీందర్ రెడ్డి,కాసుల మల్లేశం, కుర్రారం పుష్ప, శ్రీపతి కమలేష్,నిమ్మ లక్ష్మారెడ్డి, కనకదారి,కొలుపుల శ్రీకాంత్, బాను ప్రకాష్ రెడ్డి, గంధాల నాగరాణి,జి. సందీప్, గర్నేపల్లి కనుకయ్య, గర్నెపల్లి రాజు, ఒగ్గు విష్ణు,ఆవుల వెంకటేశ్ ఎన్నికైనట్టు తెలిపారు.

### హుస్నాబాద్ ఏసీపీని కలిసిన కొమురవెల్లి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి



**చేర్యాల (జనంసాక్షి) జులై 25 :** కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా హుస్నాబాద్ ఏసీపీ సదానందంని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట్ గౌడ్, రాష్ట ఎస్సీ సెల్ నాయకులు మాదాసు బాలకృష్ణ పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ రాజిరెడ్డి



**కొల్చారం, జులై 25 ( జనం సాక్షి ):** 11 ఏళ్ల పేదల కలను నిజం చేసిన పేదల పక్షపాతి ప్రజాపాలన అందిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కొల్చారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. అలాగే కొల్చారం మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 4,88,000 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందుల్లో ఈ సహాయం ఎంతో భరోసాగా నిలుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆవుల రాజిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మాజీ సర్పంచులు మన్నె శ్రీనివాస్, శ్రీశైలం, నర్సింలు, వడ్ల లక్ష్మీపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌండ కృష్ణ, శేఖర్, మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గజిని వెంకట్ గౌడ్, జోగిపేట విట్టల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కాలేజ్ బ్యాగ్, భవద్గీత అందజేత



**జడ్చర్ల, జులై 25 (జనం సాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలేజీ బ్యాగులను, భగవద్గీతను అందజేశారు. శుక్రవారం కావేరమ్మపేట రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు గోనయో ఫౌండేషన ఫౌండర్ ఆధ్వర్యంలో మండల ఎంఈఓ మంజులా దేవి, రాజాపూర్ ఎంఈఓ సుధాకర్ చేతుల మీదుగా కాలేజీ బ్యాగులు, భవద్గీతను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు, జడ్చర్ల ఉపాధ్యాయులు, గోనయో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు





**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూలై 25(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అనంతరం గ్రామంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నిధులతో నిర్మించిన ప్రయాణ ప్రాంగణము ప్రారంభించిన ఎమ్మెల్యే, ప్రయాణ ప్రాంగణం ద్వారా ప్రజలకు రక్షణ, సౌకర్యాలు కలుగజేయడం గ్రామ అభివృద్ధిలో ప్రతి అంశాన్ని పట్టించుకుంటున్న నాయకత్వం యువతకు, రైతులకు, మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించాలనే దృక్పథం ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మండల్ ప్రెసిడెంట్ కోటయ్య, వెంకట్ రామ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లయ్య, గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, నరేష్, అశోక్ రెడ్డి మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

### ఎంపిడిఓ శ్రీనివాస్



**మాగనూర్(జనం సాక్షి) :** మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని వర్కూర్ గ్రామంలో 75వ వన మహోత్సవం కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరసింహారెడ్డి, గ్రామ టెక్నికల్ అసిస్టెంట్ హర్షవర్ధన్ గ్రామ ఉపాధ్యక్షులు మొగులప్ప మాజీ వైస్ ఎంపిపి దూల తిప్పయ్య మాజీ యువజన కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ నరసింహ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ తాయప్ప గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతు నాటిన మొక్కలను జాగ్రత్తగా పెంచాలని అన్నారు.

## ఎస్సై సుజిత్‌కు భాజపా శ్రేణుల ఘన సన్మానం



**న్యాల్ కల్, జూలై 25 (జనంసాక్షి) :** తాజాగా హద్దునూర్ ఎస్సైగా నియమితులైన డి.సుజిత్ ను మండల భాజపా శ్రేణులు ఘనంగా సత్కరించారు. గురువారం పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగువార్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు



**అమరచింత (జనంసాక్షి) :** శుక్రవారం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జులై 26,27, తేదీల్లో అమరచింత మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నాయని ఈ రాజకీయ శిక్షణ తరగతులు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరవుతున్నారని అలాగే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల బలోపేతానికి కై కృషి చేయనున్నారు ఆయన పార్టీ సిపిఎం నాయకులు జివిస్ గోపి మండల నాయకులు బి, వెంకటేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మురారి శిల్ప సోమశేఖర్ రెడ్డి



**మానవపాడు, జులై 25 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం,యాపదిన్నె గ్రామంలో శ్రీ శ్రీ సీత రామాంజనేయ నూతన దేవస్థానం నిర్మాణానికి తన సొంత స్థలంలో గుడి నిర్మించడం కొరకు శుక్రవారం భూమి పూజ చేసిన జోగులాంబ గద్వాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మురారి శిల్పాసోమశేఖర్ రెడ్డి. ఈ పూజ కార్యక్రమంలో గుడి కమిటీ,గ్రామ పెద్దలు,గ్రామ యూత్ పాల్గొన్నారు.



## సొంత భవనానికి మారనున్న కేడిసిసిబి బ్యాంకు

**బెజ్జంకి,జూలై 25,(జనం సాక్షి) :** మండల కేంద్రంలో శుక్రవారం సొంత స్థలంలో నిర్మిస్తున్న కే డి సి సి బి బ్యాంకు పనులను ఫ్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావు పరిశీలించారు.తన్నీరు శరత్ రావు మాట్లాడుతూ త్వరలో బ్యాంకు ఖాతాదారులకు,తహసిల్దార్ కార్యాలయం,పోలీస్ స్టేషన్ కార్యాలయం దారిలో నూతనంగా సొంత స్థలంలో,ప్రత్యేక నూతన టెక్నాలజీ లాకర్స్,అన్ని వసతి సదుపాయలతో కేడీసీసీబీ బ్యాంకు సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని,నూతన భవనంలోకి మార్పు,బ్యాంకు ప్రారంభోత్సవ తేదీని త్వరలో ప్రకటిస్తామని తన్నీరు శరత్ రావు తెలిపారు.నూతన బ్యాంకు పరిశీలనలో ఫాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్ యాదవ్,కేడిసిసిబి సీఈవో వాసు మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**మొగుడంపల్లి, జులై 25( జనం సాక్షి):** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శుక్రవారం మొగుడంపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలన్నారు. జీహెచ్ఎం,స్కూల్ అసిస్టెంట్,పీఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. జీవో నెంబర్ 25ను సవరించి, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను ఉండాలని,40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనిసూచించారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులు,రిటైర్డ్ పెన్షన్ బెనిఫిట్లు విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ఉపాధ్యాయుల నాయకులు రమేష్ కుమార్,సమ్మయ్య,ప్రకాష్,యాదయ్య, ఫిరోజ్,ఎండి నాసిర్,మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

• అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

బోడుప్పల్, జూలై 25 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందికి మరియు స్వయం సహాయక సంఘాల మహిళలకి నిర్వహించే ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా శుక్రవారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా సమస్య ఉన్న ప్రారంభ దశలోనే నిర్ధారించి, దానికి అనుకూలంగా మందులను అవసరమైన చికిత్సలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వివిధ రకాల విభాగాల వైద్యులచే ఆరోగ్య శిబిరాలను ప్రతివారం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ని సందర్శించి స్వయం సహాయక సంఘాల మహిళలని అభినందించారు. తర్వాత వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు.



పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టిఎస్ వివిఎన్ త్రిలేశ్వరరావ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి , మేడిపల్లి తాసిల్దార్ హసీనా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్, డిప్యూటీ ఇంజనీర్ సాయినాథ్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ వినిల్ గౌడ్, మేనేజర్లు క్రాంతి కుమార్, కిషోర్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎడిఎమ్ సి ఉమేష్ , ఆర్పీలు , స్వయం సహాయక సంఘాల మహిళలు, ఇషా హాస్పిటల్ వైద్య సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని మున్నూరు కాపులందరినీ ఏకం చేస్తాం



శామీర్‌పేట్, జూలై 25 (జనం సాక్షి) : రాష్ట్రంలోని మున్నూరు కాపులందరినీ సంఘటితం చేయడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపుల సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం రావు అన్నారు. శుక్రవారం ఛలో వేములవాడ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని రాజరాజేశ్వరి గార్డెన్ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీతో షామీర్పేటకు చేరు కున్నారు. ఈ సందర్భంగా షామీర్పేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పుటం పురుషోత్తం రావును గజ మాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్నూరు కాపుల ఆత్మగౌరవ బావుటా ఎగురవేయడానికి ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. మున్నూరు కాపులందరినీ సంఘటితం చేసి ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. హైదరా బాద్ రాజరాజేశ్వరి గార్డెన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయకులతో కలుపుకుంటూ వేములవాడ చేరుకుంటుందని చెప్పారు. వేములవాడలోని రాజరాజేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని బద్ది పోచమ్మకు బోనం సమర్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వంతో సఖ్యతతో ఉంటూనే మా సమస్యలను పరిష్కరించుకుంటామని వెల్లడించారు. చలో వేములవాడకు అనూహ్య స్పందన లభించిందని సహకరించిన మున్నూరు కాపు సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్ పటేల్, మున్నూరు కాపు షామీర్పేట మండల అధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగరావు, వేల్పుల శ్రీనివాస్ పటేల్, తోట లక్ష్మణ్, కార్తీక్, సుధాకర్, రమేష్, చంద్రశేఖర్, మధు, క్యాతం రవి, వాసల మర్రి నరసింహారావు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కోర్టుల్లో సిబ్బంది కొరత తీరుస్తా..

• సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద

హుజూర్‌నగర్, జూలై 25 (జనంసాక్షి) : హుజూర్‌నగర్ న్యాయస్థానాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నట్లుగా గుర్తించానని, నూతన సిబ్బందిని కేటాయించి ఆ సమస్యను త్వరలోనే తీరుస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఆమె హుజూర్ నగర్ కు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘన స్వాగతం పలికి తదుపరి నిర్వహించిన పరిచయ కార్యక్రమ సభలో ఆమె మాట్లాడుతూ న్యాయస్థానాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. సింగిల్ కోర్టు గా ఉన్న హుజూర్ నగర్ ను 6 కోర్టుల హుజూర్ నగర్ గా మార్చిన ఘనత బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి కే దక్కిందన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ తమ వృత్తులలో పనిచేసి మానసికంగా అలసిపోతుంటారని అలాగే మానసిక ఒత్తిడికి గురువుతారని అందువల్ల మానసిక శారీరక ఉల్లాసానికి న్యాయస్థానాల ప్రాంగణంలో ఇండోర్ ఆటలు ఆడటానికి క్రీడా స్థలిని ఏర్పాటు చేసుకోవాలని ఆమె న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తిగా తను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పనిచేశానని తనకు తన వృత్తి తృప్తిని కలిగించిందన్నారు. అంతకుముందు ఆమెను న్యాయవాదులు



గజమాల, శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె కోర్టును కూలంకుశంగా పరిశీలించారు. రామస్వామి గుట్ట వద్ద న్యాయస్థానాలకు నూతనంగా కేటాయించిన స్థలాన్ని ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, జక్కుల నాగేశ్వరరావు, నారపురాజు శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, రవికుమార్, అడిషనల్ పి పి బొబ్బకోటిరెడ్డి, ఏజీపీలు రేణుకాదేవి, సురేష్ కుమార్, పోలీస్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ



కౌడిపల్లి, జూలై 25 (జనంసాక్షి) : మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. తరగతి గదిలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకోవాలన్నారు. సమస్యలుంటే తక్షణం పరిష్కరించాలన్నారు. పరిశుభ్రత పై ప్రధానంగా దృష్టి పెట్టాలని, భోజనం చేసేముందు చేతులు కడిగే విధానం తెలియజేస్తూ అవగాహన పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజు వేడిచేసి చల్లార్చిన త్రాగునీటినే తాగాలని విద్యార్థులకు తెలుయజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా వైద్యాధికారి సంగారెడ్డి



జోగిపేట, జూలై 25 (జనంసాక్షి) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ఎలాంటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని వైద్యుల సలహాల మేరకే మందులు వాడాలని జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి అన్నారు శుక్రవారం జోగిపేట పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య, ఆర్ఎంఓ అశోక్ వైద్య సిబ్బందితో కలిసి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రతి వార్డును కలియ తిరుగుతూ రోగులకు ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలనీ అధికారులను ఆదేశించారు. ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నారని రోగులు చెప్పడంతో ఆయన వైద్యులను అభినందిస్తూ సీజనల్ వ్యాధులు సమయం కాబట్టి మరింత మెరుగైన వైద్యం చేసే విధంగా వైద్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు. ఇన్ పేషెంట్ రోగులకు డైట్ ఫుడ్, పాలు, ఇడ్లీ బ్రెడ్, ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలని ఆదేశించారు. ముందస్తు వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి మాట్లాడుతూ జ్వరం వచ్చినప్పుడు వెంటనే రక్తపరిక్ష చేయించుకుని అది ఏ రకమైన జ్వరమో నిర్ధారించుకోవాలి ఇష్టానుసారంగా సొంత వైద్యానికి పోవద్దు వాతావరణ మార్పుల కారణంగా అనేక సమస్యలు చుట్టుముడతా యాని ఈ సమయంలో వ్యాధులు సంక్రమించునుండడంతో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశముందన్నారు విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్య వహరించిన శాఖ పరంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు ఈయన వెంట వైద్యులు వైద్య సిబ్బంది పలువురు ఉన్నారు.

## కర్ణాటక అర్‌టీసీ బస్సులకు స్టాప్ ఇవ్వాలి

- బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప



క్రిష్ణ, జూలై 25 (జనం సాక్షి) : మండలం కున్సీ గేట్ దగ్గర గ్రామం నుండి రాయచూరు, యాదగిరి వెళ్లే ప్రయాణికుల సౌకర్యం కర్ణాటక అర్ టీ సి బస్సు లు ఆపకుండా తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నారని , తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కున్సీ అలంపల్లి, చేగుంట గ్రామాల నుండి అనునిత్యం వాణిజ్య, వ్యాపార, విద్య, ఆరోగ్య అవసరాల నిమిత్యం రాయచూరు, యాదగిరి, శక్తి నగర్, గుల్బర్గా తదితర పట్టణాలకు వందలాది మంది వెళ్తారని, అయినా కూడా కర్ణాటక అర్ టీ సి అధికారులు నిర్లక్ష్యం వహించి ఇక్కడ స్టాప్ ఇవ్వకుండా ఇబ్బందులు కల్గిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నల్లే నర్సప్ప అన్నారు.ఈ విషయం రాయచూరు, యాదగిరి అర్ టీ సి డిపో మేనేజర్ ల దృష్టికి అఖిల పక్షం నాయకులు తీసుకు వెళ్లిన కూడా ఫలితం లేనందున ధర్నాకు దిగడం జరిగిందని. ఈ నిరసన ఇంతటితో ఆగకుండా భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి అధికారులు దిగి వచ్చి బస్సుల స్టాప్ ఇచ్చేవరకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి మొత్తం స్తాంబింప చేస్తామని నల్లే నర్సప్ప అన్నారు.కార్యక్రమం లో మహిళలు, అఖిల పక్షం నాయకులు మాజీ ఎంపీపీ లింగప్ప, మాజీ సర్పంచ్ ధర్మరాయ , మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్,కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, శరణప్ప గౌడ, ఖాన్ దొడ్డి నారాయణ, మల్లనగౌడ్, మహాదేవ్,చందు, సాయిబాన్న, బలేం కిష్టప్ప, శామ్ గౌడ, లక్ష్మణ్ తదితరులు, పాల్గొన్నారు.

## ఉద్యోగరీత్యా పదవి విరమణ సహజమే..



మొయినాబాద్, జూలై 25 (జనం సాక్షి) : ఉద్యోగంలో పదవి విరమణ సాధ్యమేనని ఉపాధ్యాయులకు సమాజంలో ఎంతో గుర్తింపు ఉందని తెలంగాణ రాష్ట్ర ఎస్టీఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఈ పోచయ్య పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసిన లక్ష్మారెడ్డి పదవి విరమణ పొందడంతో ఆయనకు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి సతీమణి కరుణ లను పలు ఉపాధ్యాయ సంఘాలు ఆయ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కులమాలలు శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని దంపతులను సన్మానించి ఆయన మాట్లాడుతూ సమాజంలో పవిత్రమైన వృత్తి ఏదైనా ఉందంటే ఉపాధ్యాయ వృత్తి అని సూచించారు అభివృద్ధికి పనిచేసి విలువనిచ్చినప్పుడే ప్రజలు విద్యార్థులు గుర్తిస్తారని తెలిపారు ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలలో విద్యార్థులను విద్యాబుద్ధులతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించినప్పుడే ఉపాధ్యాయులను గుర్తిస్తూ సన్మానిస్తారని పేర్కొన్నారు ఎంకేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసిన లక్ష్మారెడ్డి విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు విద్యార్థుల అభివృద్ధి భవిష్యత్ తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉందని అలాంటి అప్పుడు ఉపాధ్యాయులు క్రమశిక్షణ తో పాటు నాణ్యమైన విద్యను అందించే విధంగా చూడాలని కోరారు ఈ సన్మాన కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లయ్య మాజీ విద్యాధికారి వెంకటయ్య ప్రధానోపాధ్యాయులు శర్మ, ఆంజనేయులు రేణుక వాణిశ్రీ నర్సింలు ఉపాధ్యాయులు విట్టర్ సత్యనారాయణ గౌడ్, రామచందర్ గోపాల్ నర్సింలు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏఐ తరగతులు

- వనపర్తి జిల్లా గ్రామీణ విద్యలో కొత్త శకం
- విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ




వనపర్తి బ్యూరో, జూలై 25 (జనంసాక్షి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు.ఇందులో భాగంగా విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే అయా సబ్జెక్టులపై పట్టు సాధించి భయం వదిలేస్తే ఇక జీవితంలో వెనుకంజ వేయరనే విషయాన్ని గ్రహించి ప్రాథమిక పాటశాల స్థాయిలోనే విద్యా సామర్థ్యాలు పెంచేందుకు సబ్జెక్ట్ పై అవగాహన పెంచి భయాన్ని పోగొట్టేందుకు ఆధునిక పద్ధతుల్లో డిజిటల్ విద్యను బోధిస్తున్నారు. దీనికితోడు ప్రస్తుతం తెలంగాణాలోని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య పెన్ (పెన్) పర్మేనెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ను కేటాయించడం గమనార్హం.ముందుగా పాటశాలల్లో 3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులలో ఎవరైతే విద్యలో వెనుకబడి ఉన్నారో అలాంటివారిని గుర్తించి వారికి కంప్యూటర్ ద్వారా ఆర్టిఫిషియల్ (ఏ ఐ) విద్యను అందిస్తున్నారు. ఇందులో భాషా సబ్జెక్టులతో పాటు లెక్కల సబ్జెక్టు బోధించడం జరుగుతుంది. కంప్యూటర్ ముందు కూర్చునే విద్యార్థి ఏ విద్యార్థికి ఆ విద్యార్థి తన పెన్ నెంబరుతో లాగిన్ అయి సబ్జెక్టు ఎంపిక చేసుకుంటే కంపూటర్ విద్యా బోధనా ప్రారంభిస్తుంది. ముందుగ కంప్యూటర్ ఒక ప్రశ్నను సందిస్తుంది అది విద్యార్థి పరిష్కరిస్తే ముందుకు వెళ్లి మరో ప్రశ్నను సందిస్తుంది. ఒకవేళ ప్రశకు సమాధానం తప్పు చెప్పిన, లేదా విద్యార్థి చేయలేకపోయినా కంప్యూటర్ విద్యార్థికి అర్థమయ్యే విధంగా ఇంకా చిన్న ప్రశ్న సందిస్తుంది విద్యార్థికి సులువుగా అర్థమయ్యే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. విద్యార్థి ఎంతవరకు నేర్చుకున్నాడో ఆటోమేటిక్ గా తదుపరి క్లాస్ కు నిక్షిప్తం చేసుకుంటుంది. తదుపరి క్లాస్ లో అక్కడి నుండి ప్రారంభిస్తుంది. దీనిద్వారా విద్యార్థికి సులువుగా అర్థం కావడమే కాకుండా విద్య పట్ల కంప్యూటర్ పరిజ్ఞానం పట్ల మంచి పట్టు సాధిస్తారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చొరవతో వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఉన్నత పాటశాలలు, ప్రాథమిక పాటశాలలు ఒకే చోట ఉన్న 23 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక మౌలిక సదుపాయాలతో కంప్యూటర్ ఆధారిత తరగతులను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మూడో తరగతి నుంచి 5 తరగతి వరకు చదువుతున్న 471 మంది విద్యార్థులు ఆర్టిఫిషియల్ విద్యను రోజుకు 30 నిమిషాల పాటు ప్రత్యేక తరగతి ద్వారా నేర్చుకుంటున్నారు. దీని వల్ల విద్యార్థులు తక్కువ సమయంలోనే పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతున్నారు. వారు క్లాస్‌రూమ్ లో మనోధైర్యంతో పాల్గొంటున్నారు. ముఖ్యంగా తనపట్ల తనకు నమ్మకాన్ని పెంపొందించుకొని చదువు పట్ల భయాన్ని దూరం చేసుకుంటున్నారు.ఈ వినూత్న కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వానికి విద్యా రంగంపై ఉన్న నిబద్ధతకు, ప్రత్యేక దృష్టికి ఉదాహరణగా నిలుస్తోంది.

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ

ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాల అమలులో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విశేష పాత్ర పోషిస్తున్నారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రాథమిక పాటశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు కంప్యూటర్ శిక్షణ అందించి విద్యార్థులకు ప్రతిరోజూ ఎ.ఐ. విద్యా బోధన జరిగే విధంగా క్రమం తప్పకుండ పర్యవేక్షణ చేస్తున్నారు.జిల్లా విద్యాధికారి, మండల విద్య అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 23 ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఇంటర్నెట్, విద్యార్థులకు హెడ్ సెట్ ఇతర మౌలిక సదుపాయాల్నిఅందజేసి ప్రోత్సహిస్తున్నారు.

### తల్లిదండ్రుల స్పందన

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రగతిని గమనించిన తల్లిదండ్రులు ఈ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా చదవడంలో వెనుకబడిన తమ పిల్లలు ఇప్పుడు పాఠశాలలో ఆసక్తితో పాల్గొంటున్నారని చెబుతున్నారు. కంప్యూటర్ విద్య నేర్పిస్తుండటంతో గ్రామంలో ఇప్పటిదాక తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్న వారు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డుల పంపిణీ




కొడిపల్లి, జూలై 25 (జనంసాక్షి) : సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి పేదల ఆత్మగౌరవం పెంచే కార్యక్రమాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో కౌడిపల్లి మండలం రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 2508 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, వీటితోపాటు 10 వేల 500 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందన్నారు.

జిల్లాలో 87,491 మంది రైతులు ఖాతాల్లో 645 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 28,790 మంది రైతుల సంబంధించి 211 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... రేషన్ కార్డు ప్రతి ఒక్క పౌరునికి. ప్రామాణికం గా చెప్పుకోవచ్చు అన్నారు. ఈనెల 25 నుండి 10వ తారీకు వరకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం శుభపరిణామం అన్నారు. అనేక సంక్షేమ పథకాలకు ఆధారం రేషన్ కార్డు అన్నారు, సీఎంఆర్ఎఫ్ రాజీవ్ ఆరోగ్యశ్రీ వీటన్నిటికీ రేషన్ కార్డు తలమానికమన్నారు. వడ్డీ లేని రుణాలు. నర్సాపూర్ నియోజకవర్గంలో మహిళలందరికీ అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి,నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రధాన లక్ష్యం : మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్



**భూత్పూర్,జూలై25 (జనంసాక్షి):** పరిశుభ్రత,ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా డ్రై డే ఫ్రైడే చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ తెలిపారు.వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. పట్టణంలోని 4 వార్డు పరిసర ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల



లార్వాను పరిశీలించి స్ప్రే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని,స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది,ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలను అరికట్టాలంట షాపుల్లో, ఆఫీసుల్లో సీసీ కెమెరాలు పక్కాగా పెట్టుకోవాలి

### సీసీ కెమెరాలను 360 డిగ్రీస్ లో ఏర్పాటు చేసుకోవాలి జిల్లా ఎస్పీ
### సీసీ కెమెరాలలో అలారం వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలి
### మీరు జిల్లాలో ఏర్పాటుచేసిన ఏటీఎంలను తరచుగా గమనిస్తూ ఉండాలి

**నాగర్‌కర్నూల్, జూలై 25(జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గోల్డ్ షాప్ యజమానులు బ్యాంక్ మేనేజర్లు మరియు ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారుల తోటి మీటింగ్ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ, నాగర్ కర్నూల్ టౌన్ లో ఉన్న మరియు కొల్లాపూర్ పెంట్లవెల్లి లో ఉన్న గోల్డ్ షాప్ యజమానులు అలాగే ఫైనాన్స్ కార్పొరేషన్ యజమానులు మరియు వివిధ బ్యాంకుల సంబంధించిన బ్యాంకు మేనేజర్ల తోటి నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసులో మీటింగ్ నిర్వహించడం జరిగింది. దీనిలో ముఖ్య ఉద్దేశం ఏమనగా రోజురోజుకు దొంగతనాలు పెరిగిపోతున్నాయి కావున మీ యొక్క షాప్స్ కి మరియు మీ ఫైనాన్స్




ఆఫీసులకు మరియు మీ యొక్క బ్యాంకులకు 360 డిగ్రీస్ లో కవర్ అయ్యే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు రెండు విధాలుగా రికార్డు అయ్యే విధంగా ఎన్విఆర్ తో పాటు క్లౌడ్ లో కూడా




రికార్డు అయ్యే విధంగా చూసుకోవాలని మీరు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు అలారం వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ముందస్తుగా మనము జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి దొంగతనాలనైనా మనము ఆపగలిగే శక్తి ఉంటుందని అందరికీ దిశా నిర్దేశాలు చేయడం జరిగింది,

అలాగే మీ ఆఫీసులలో పనిచేసే వారి మీద కూడా నిఘా ఉంచాలని వారి యొక్క క్యారెక్టర్స్ తెలిసి ఉండాలని వాళ్ళని కూడా తరచుగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. మీరు మీ యొక్క షాపులలో మరియు బ్యాంకులలో కెమెరాలు ఏర్పాటు చేసేటప్పుడు ముందు భాగంలో ఉన్న రోడ్డు లెఫ్ట్ రైట్ కవర్ అయ్యే విధంగా రెండు కెమెరాలు ఏర్పాటు చేసి వివిధ దొంగతనాలలో సహాయపడే విధంగా పోలీసు వారికి సహకరించాలని దిశా నిర్దేశాలు చేయడం జరిగింది, మేము కూడా రోజు ఒక డిఎస్పి మరియు ముగ్గురు ఎస్ఐల తోటి రోజు నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా చూసుకుంటామని తెలిపారు మన జిల్లా ప్రశాంతంగా ఉండే విధంగా పనిచేస్తామని తెలిపారు.

# ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, జూలై 25(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ ఇటీవల కురుస్తున్న వర్షాలకు మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా కేంద్రంలోని 10 మరియు 24 వార్డులలో వర్షపునీరు ఇంటలోకి చేరుకొని తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి దృష్టికి మాజీ కౌన్సిలర్లు బాదం సునీత నరేందర్, 24వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్ తీసుకురావడంతో శుక్రవారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని పరిస్థితి ఇలా నెలకొని ఉంటే ఎలా అని వెంటనే మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగునీరు కాలనీలలోకి ప్రవేశించకుండా ఎప్పటికప్పుడు అండర్ డ్రైనేజీ సిస్టం అధికారులు వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని మునిసిపల్ అధికారులకు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సూచించారు.

# నేటితో ముగియనున్న సప్తాహ భజన



**మల్దకల్ జూలై 25:(జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతి సప్తహ భజన కార్యక్రమం శనివారంతో ముగియనున్నది.వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది.శ్రీ గిరీశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి,ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరగగా మల్దకల్, పెద్దొడ్డి,గద్వాల్,అలంపూర్ నియోజకవర్గాల గ్రామాలభజన భక్తాదులు భక్తి పాటలు భజన కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్యచంద్రారెడ్డి, అరవింద రావు,చంద్రశేఖర రావు,అర్చకులు,వాల్మీకి పూజారులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సిద్దు ఓబులేష్ దేవాలయంలో భక్తులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శనివారం తెల్లవారుజామున భక్తులు, పూజారులు గద్వాల సమీపంలోని కృష్ణానది వద్ద నది జలాలను తీసుకొని పాదయాత్ర ద్వారా మల్దకల్ చేరుకొనిగ్రామంలోని ఉన్న విగ్రహాలకు జలాభిషేకం చేయనున్నారు.దీంతో ఉదయం 10 గంటలకు సప్తాహ భజన ముగిస్తుంది.

# అంగన్వాడి మూడవ సెంటర్లో అన్నప్రాసన



**శ్రీరంగాపూర్ జూలై 25( జనం సాక్షి ) :** శ్రీరంగాపూర్అంగన్వాడి త్రీలో భువన్ సాగర్ అన్న ప్రసన్న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భువన్ సాగర్ తల్లి గీతాంజలి ,ఆశ వర్కర్ జ్యోతి 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లల తల్లులు ,జయసుధ మనిషా ఉష ,హాజీరా బేగం, పరమేశ్వర ,గీత స్వప్న ,విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ మంజులా రాణి ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల రాణి మాట్లాడుతూ తల్లులకు బిడ్డ పుట్టిన వెంబడే మురుపాలు పట్టించాలి,6నెలల వరకు తల్లిపాలనే త్రాగించాలి,7 నెల నుండి తొమ్మిది నెలలోపు పిల్లలకు ఇంట్లో వండిన అన్నము పప్పు కూర, గుడ్డు అయితే మెత్తగా చేసి,అరటిపండు మెత్తగా గుజ్జుగా చేసి 250 మిల్లి గిన్నెలో సగం నుండి 3వంతులు ఉండేలా చూసుకొని రోజుకు రెండు లేక మూడు సార్లు తినిపించాలి ,అంగన్వాడి కేంద్రం నుండి ఇచ్చే బాల మృతం కూడా ఇవ్వాలి ,9 నెలల నుండి 12 సంవత్సరాల వయసు పిల్లలకు ఇంట్లో వండిన అన్నం కూర పప్పు కూర గుడ్డు అయితే మెత్తగా చేసి 250 మిల్లి గిన్నెలో మూడు వంతుల నుండి నిండగా ఉండేలా చూసుకొని రోజుకు 3నుండి 4 సార్లు,ఉడికించిన బంగాళాదుంప క్యారెట్ మెత్తగా చేసి తినిపించవచ్చు అని తల్లులకుతెలిపారు.

# నూతన సర్వీస్‌పై మీసేవ ఆపరేటర్లకు శిక్షణ



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**మీ సేవ లో నూతన సర్వీస్ మీద ఈ పై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో అన్ని మి సేవ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమము నిర్వహించటం జరిగింది.ప్రస్తుతం ఉన్న సర్వీసెస్ తో పాటు నూతనంగా కమ్యూనిటీ రీ ఇష్యూ సర్టిఫికేట్ ద్వారా ప్రజలు ప్రతి సంవత్సరం మళ్ళీ మళ్ళీ కాస్ట్ తీసుకోవలసిన అవసరం వస్తె నూతన విధానము ప్రవేశ పెట్టటం జరిగింది దీనిపై జిల్లాలోని అన్ని మి సేవ కేంద్రాల ఆపరేటర్ కి అవగాహన కల్పించటం జరిగింది.మ్యారేజ్ సర్టిఫికేట్ తదితర మీ సేవలో సర్వీస్ ల గురించి శిక్షణ ఇచ్చారు. అలాగే శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీవారు మీ సేవ లతో ఆపరేటర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ గురించి వివరించడం జరిగింది. మీసేవ ఆపరేటర్లకు శ్రీరామ్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రజలకు పాలసీలు వివరించాలని శ్రీరామ్ కంపెనీ ఇన్సూరెన్స్ హైదరాబాద్ నుండి వచ్చిన శ్రీహరి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, మీ సేవ సూపరిండెంట్ దయాకర్ రెడ్డి జిల్లా ఆపరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కూలిపడిన పూర్వకాలం మట్టిఇల్లు

### కూలి పడివున్న ఇంటిని పరిశీలిస్తున్న,పంచాయతీ సెక్రెటరీ హాజీ



**మహమ్మదాబాద్ జూలై 25 (జనం సాక్షి )** ఇటీవల అకాల వర్షాలు కురుస్తున్నందువలన, మండల పరిధిలో గాధిర్యాల్ గ్రామంలో పాతకాలం నాటి మట్టి ఇల్లు కూలిపోయింది,అధికారి పంచాయతీ సెక్రెటరీ హాజీ స్పందించి,కూలినమట్టి ఇంట్టి స్థలానికి పరిశీలించారు.ఇంటి యజమానిని పంచాయతీ భవనంలో సురక్షితంగా ఉండటానికి ఏర్పాటు చేస్తామన్నారు.గ్రామంలోఉన్నమట్టి రేకుల బండలు ఇండ్ల వర్షానికి కూలిపడే అవకాశాలు ఉన్నందువలన ముందు జాగ్రత్తతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షానికి కూలిపోయే ఇండ్ల కుటుంబాలను గుర్తించి పంచాయతీ కార్యాలయంలో ఉండడానికి ప్రత్యేక గదులను ఏర్పాటుచేసి సురక్షితంగా ఉంచుతామన్నారు.పాతకాలం నాటి మట్టిఇండల్లో ఉండడం సురక్షితం కాదన్నారు డ్రైనేజ్ మరియు మోరీలు ఇంకుడు గుంతలు లాంటివి చిన్నపిల్లల్ని వెళ్ళనివ్వకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.ఎక్కడైనా విద్యుత్ వైర్ తెగిపడిన స్తంభాలు విరిగిన వాటి దగ్గర పోకుండా విద్యుత్ శాఖవారికి లేదా ఉన్నత అధికారులకు తెలియజేయలన్నారు.

## వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన

### త్వరలోనే అందుబాటులోకి కల్యాణ మండపం: రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** భక్తుల సౌకర్యార్థం దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజకుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతనపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన కల్యాణ మండప నిర్మాణానికి దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వీరభద్రేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపం లేక ఎంతో మంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారని,ఈ దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని గతంలో దేవాలయ నిర్వాహకులు తమను కోరారని, వారి విజ్ఞప్తి మేరకు కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.త్వరలోనే దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని నిర్మించి భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.పెళ్లిల సీజన్ లో ఇక్కడ భక్తులు వివాహాలు జరుపుకుంటారని, అలాంటి వారికి ఈ కల్యాణ మండపం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను దేవాలయ నిర్వాహకులు, పురోహితులు శాలువలతో సత్కరించి స్వామి వారి ఫోటోను బహూకరించారు. అంతకుముందు దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోడ్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, రాఘవేందర్ గౌడ్, చల్లా వెంకటేష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, నర్సింహ, శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్, విజయ్, రాజు, భక్తులు ధానప్ప, రాములు, వీరేష్, లాలప్ప, వెంకటయ్య, వెంకోబా, సిబ్బంది పాల్గొన్నారు.

## పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో బోరు పనులను ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టినట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణ పేట జిల్లా, మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న బోరు నీటి పనులకు శ్రావణమాసం మొదటి రోజు అయిన శుక్రవారం రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, కాలనీ పెద్దలతో కలిసి పనులను పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, బోరు నీటి ఏర్పాటు కోసం అడిగిన వెంటనే భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి బోరు నీటి పనులకు శంకుస్థాపన చేసి శుక్రవారం పనులను ప్రారంభించారని పేర్కొన్నారు. తమ ప్రాంతంలో బోరు నీటి ఏర్పాటుతో కాలనీలో నీటి సమస్య తీరుతుందని తెలిపారు. అందుకు సహకరించిన రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**బోరు ఏర్పాటుతో తీరనున్న నీటి సమస్య: రాజ్ కుమార్ రెడ్డి**

పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో బోరు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో నీటి సమస్య తీరుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ ప్రాంతంలో బోరును ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని కాలనీవాసులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు శ్రీకాంత్, గడ్డం సిద్దు, కనికి శ్యామ్, ఎల్లప్ప, క్యాతనపల్లి శివ, పరిగి శ్రీనివాస్ రెడ్డి, పుర్ర బాలప్ప, లింగప్ప, ఫరిద్, జమీర్, చాంద్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, చల్లా వెంకటేష్, శ్రీనివాస్, ఎం.సంతోష్, నర్సింహనాయుడు, అశోక్, నందుకుమార్, నర్సింహ, చామకూర నగేష్, రాజప్పగౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాన్ని మెప్పించి.. కమిషనర్‌గా ఎదిగి..

## నేటి విద్యార్థులకు స్ఫూర్తి నాటి 'ఫెయిల్యూర్' స్టూడెంట్

### పట్టుదలతో పైపైకి చేరుకున్న మున్సిపల్ కమిషనర్ రాజు



**ఆర్మూర్, జూలై 25 (జనంసాక్షి) :**
**పది ఫెయిల్.. రెండేళ్లు ఏం చేయాలో తోచలే. ఇంటి కుటుంబ పెద్దగా మరింత భారం. ఎక్కడ కోల్పోయామే అక్కడే తిరిగి సాధించుకోవాలనే తపనతో మరింత కసి పెంచుకున్నాడు. కష్టపడి చదివి నిజమైన రాజు అయ్యాడు. మున్సిపల్ కమిషనర్ రాజులా ఎదిగాడు. ఇదంతా ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు కథే..!**

చిన్నప్పుడే ఉన్న ఊరును వదిలి,బ్రతుకు దెరువు కోసం వేరే గ్రామానికి వలసి వచ్చి వారి కుటుంబం జీవనం కొనసాగించారు.5వ తరగతి వరకు ప్రైవేట్ బడిలో చదువు కాస్త ఇంటి కష్టాలు ప్రభుత్వ బడి బాట పట్టించాయి.ప్రభుత్వ పాఠశాలలో చదువు పూర్తి పది ఫెయిల్ గా ఖరారు చేసింది.ఏం చేయాలో తోచని వ్యక్తిని రెండేళ్లు వెనక్కి నెట్టింది.పట్టు వదలని విక్రమార్కుడిలా,పట్టిన పట్టును విడువకుండా చదువు ను మాత్రం వదలలేదు.తన తోటి చిన్ననాటి మిత్రులు ప్రైవేట్ బడిలో చదివి మంచి మార్కులు సాధించడం తనని మరింతా ఆలోచింపజేశాయి.ఒక్క ప్రక్క పనిచేసుకుంటూనే, ఇంటర్ చదవడం పూర్తి చేశాడు.ఇంటర్ లో స్టేట్ పది ర్యాంకులో టాపర్ గా నిలిచాడు.అదే ఆత్మ విశ్వాసాన్ని కొనసాగిస్తూ డిగ్రీ లోను స్టేట్ పది ర్యాంకులో 7వ స్థానం సాధించాడు.తన ప్రయాణం అంతటితో ఆగకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్టేట్ లోనే మొదటి ర్యాంక్ సాధించి యూనివర్సిటీ లో పట్టా అందుకున్నాడు.గ్రూప్ 1,గ్రూప్ 2 ఏలాంటి కొంచిగ్ లేకుండానే పరీక్షలకు సన్నద్ధమయ్యాడు. ప్రభుత్వ కొలువులో ఉన్నత స్థానమైన మున్సిపల్ కమిషనర్‌గా



15సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. కష్టాలను మున్సిపల్ కమిషనర్‌గా ఎదిగిన రాజు మోసిన తన చదువు మాత్రం తనను ఉన్నత స్థానంలో నిలబెట్టింది.కష్టే ఫలిగా భావిస్తూనే తనతో కలిసి చదివిన మిత్రులకు, గురువులకు అన్ని విధాలుగా భరోసా ఇస్తున్నాడు. ఇలాంటి వారి నిజ జీవిత సత్యాలు నిరాశ, నిస్పృహ లోనవుతూ తామేమీ సాధించాలేమా అనే ఇప్పటి యువ తరానికి ఆదర్శంగా నిలవాలి. ఇటీవల ప్రభుత్వ పాఠశాల సందర్శనకు వెళ్ళి విద్యార్థులతో తాను అధికారి కంటే ముందు చదువులో పది ఫెయిల్ అని చెప్తూ స్టోరీగా సాగిన సందర్భమే ఈ కథనం..!